సరస్వతీ పుష్కరాల పనుల్లో వేగం పెంచాలి

అధికారులతో సమీక్షలో కలెక్టర్ రాహుల్ శర్మ

పుష్కర ఘాట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

మహదేవపూర్(కాళేశ్వరం) మార్చి 13 : మండలంలోని కాళేశ్వరంలో మే 15 నుంచి 26 వరకు నిర్వహించే సరస్వతి పుష్కరాల పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ రాహుల్‌శర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కాళేశ్వరం ఈవో కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి పుష్కరాల సందర్భంగా చేపడుతున్న పనులపై పంచాయతీరాజ్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూఎస్, వైద్య, దేవస్థానం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 25వరకు పుష్కరాల అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయాశాఖల అధికారులతో కలిసి వీఐపీ ఘాట్‌ను సందర్శించి వీవీఐపీ ఘాట్ నుంచి స్నాన ఘట్టాల వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం, సరస్వతి తల్లి విగ్రహ ఏర్పాటు స్థలాన్ని పరిశీలించారు. గోదావరి నదిలో నీటి నిల్వలను పరిశీలించారు. మే మాసం వరకు ఎంత మేర నీటి నిల్వలు ఉంటాయో ఇప్పటి నుంచే పర్యవేక్షణ చేయాలని ఇరిగేషన్ ఈఈని ఆదేశించారు. ఎస్పీ కిరణ్‌ఖరే మాట్లాడుతూ వాచ్ టవర్ ఏర్పాటు చేయాలని సూచించారు. వాహనాల పార్కింగ్ స్థలాలు గుర్తించి నివేదిక అందజేయాలన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఈఈ తిరుపతి, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, డీపీవో నారాయణరావు, విద్యుత్‌శాఖ డీఈ రామిరెడ్డి, దేవస్థానం ఈవో మహేష్, ఆర్కిటెక్చర్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

వేసవిలో కరెంటు కోతలు లేకుండా చూడాలి

కృష్ణ కాలనీ/ములుగురూరల్, మార్చి 13 : రానున్న వేసవికాలంలో జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలో అంతరాయం లేకుండా చూడాలని చీఫ్ ఇంజినీర్ ప్రాజెక్టు బీకాంసింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం భూపాలపల్లి సర్కిల్ కార్యాలయంలో భూపాలపల్లి డివిజన్‌లోని ఏడీఈలు, ఏఈలతో, ములుగు డివిజనల్ విద్యుత్‌శాఖ కార్యాలయంలో వేసవి కార్యాచరణ ప్రణాళికపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఈ మాట్లాడుతూ విద్యుత్ అంతరాయం లేకుండా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. మిషన్ భగీరథ, అన్ని ప్రభుత్వ దవాఖానలకు, ముఖ్యమైన ప్రభుత్వ సంస్థలకు విద్యుత్ అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశం అనంతరం భూపాలపల్లి మండలంలోని పెద్దాపూర్ సబ్‌స్టేషన్‌కు కొత్తగా వేస్తున్న 33కేవీ ఇంటర్ లింకింగ్ లైన్‌ను పర్యవేక్షించారు. సమావేశంలో భూపాలపల్లి డివిజనల్ ఇంజినీర్ పాపిరెడ్డి, ఎమ్మార్పీ డివిజనల్ ఇంజి నీర్ సదానందం, డివిజనల్ ఇంజినీర్ టెక్నికల్ వెంకటేశం, ఏఈలు పాల్గొన్నారు.

నకిలీ ఆహార పదార్థాలపై జాగ్రత్త వహించాలి

ఉమ్మడి జిల్లా వినియోగదారుల మండలి అధ్యక్షుడు రతన్‌సింగ్‌తాగూర్

వెంకటాపూర్/గణపురం, మార్చి 13 : ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వెంకటాపూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో, గణపురం మండలంలోని ప్రోబెల్ మోడల్ ఉన్నత పాఠశాలలో వినియోగదారుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వినియోగదారుల మండలి అధ్యక్షుడు ప్రొఫెసర్ రతన్‌సింగ్‌తాగూర్ మాట్లాడుతూ నకిలీ ఆహార పదార్థాలపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేర్వేరుగా జరిగిన ఆయా కార్యక్రమాల్లో ములుగు, భూపాలపల్లి వినియోగదారుల మండలి అధ్యక్షులు చల్లగురుగల మల్లయ్య, హెచ్ఎంలు రాధిక, ల్యాదళ్ల కృష్ణ, ఉపాధ్యాయులు జనగాం బాబురావు, కిశోర్‌బాబు, కిరణ్, జ్యోత్స్న, యాదగిరి,రాజు, జగన్ రెడ్డి, రాధిక, కవిత, పావని, సింధూర పాల్గొన్నారు.

స్పీకర్ ఏకపక్ష నిర్ణయాలు సరికాదు

కృష్ణ కాలనీ, మార్చి 13 : రాష్ట్ర ప్రజల భవిష్యత్తును నిర్ణయించే అసెంబ్లీలో గౌరవప్రదమైన కుర్చీలో కూర్చున్న అసెంబ్లీ స్పీకర్ ప్రభుత్వానికి అనుకూలంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరైనది కాదని వరంగల్ పార్లమెంట్‌కు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన ఎస్పీకే సాగర్ అన్నారు. తెలంగాణ శాసనసభలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీకి చెందిన సూర్యాపేట నియోజకవర్గ శాసనసభ్యులు జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ స్పీకర్ సస్పెండ్ చేయడాన్ని సాగర్ గురువారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన కాకుండా రాక్షస పాలన చేస్తూ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను శాసనసభలో ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీలను, ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం, అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌ను విరమించుకొని ప్రతిపక్ష నాయకులను అసెంబ్లీలోకి ఆహ్వానించాలని స్పీకర్‌ను డిమాండ్ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కమర్షియల్ స్పేస్‌లు అమ్మకం

★ హనుమకొండలో కిరాయిలు వచ్చు 1650, 2500, 6000 Sft. కమర్షియల్ స్పేస్‌లు తక్కువకు అమ్మకానికి కలవు. వెంటనే సంప్రః సెల్: 9348199922.

NTW-332339

PLOT FOR SALE

★ జనగామ కలెక్టరేట్‌కు & కొత్త విమానాశ్రయం, Textile Parkకు అతి చేరువలో DTCP/ RERA approved Layoutతో గజం కేవలం 5,499/-కి పొందండి with all Developmenting. Contact: 7780324073.

NT-330714

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

నేడు డయల్ యువర్ డీఎం

కృష్ణ కాలనీ/ములుగురూరల్, మార్చి 13 : ఆర్టీసీ డిపో పరిధిలోని వివిధ మండలాల ప్రజలకు, వ్యాపారులకు, ఉద్యోగులకు, వి ద్యార్థులకు ఆర్టీసీ బస్సు ప్రయాణంలో అందించే సేవలపై నేడు (శుక్రవారం) మధ్యాహ్నం 12గంటల నుంచి ఒంటి గంట వరకు భూపాలపల్లి ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డీఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు భూపాలపల్లి, వరంగల్-2 డిపో మేనేజర్లు ఆమంచ హిందూ, వీ జ్యోత్స్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రజలు 99592 26707కు, ములుగుకు సంబంధించి 9959226048కు డయల్ చేసి ఆర్టీసీ అభివృద్ధికి తమ అమూల్యమైన సలహాలు, సూచనలు అందజేయాలని కోరారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

మహదేవపూర్, మార్చి 13 : సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని ట్రైనీ ఎస్సై శశాంక్ విద్యార్థులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల సముదాయంలో విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930కి కాల్ చేసి పోలీసులను సంప్రదించాలని ఆయన తెలిపారు.

కవితక్క కృషితోనే హక్కులు సాధించుకున్నాం

- టీబీజీకేఎస్ భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య
- ఘనంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు
- కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన జాగృతి నాయకులు

టీబీజీకేఎస్ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు

కేక్ కట్ చేస్తున్న టీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గణేశ్, నాయకులు

కృష్ణకాలనీ, మార్చి 13 : తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క కృషితోనే సింగరేణి కార్మికులు అనేక హక్కులు సాధించుకున్నామని టీబీజీకేఎస్ భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో టీబీజీకేఎస్ భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున పటాకులు కాల్చి, భారీ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కవితక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బడితల సమ్మయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కృషితోనే సింగరేణి కార్మికుల పిల్లలు అనేకమంది వారసత్వ ఉద్యోగాలు పొందారన్నారు. ఆడపిల్లలకు సైతం వారసత్వ ఉద్యోగాలు ఇప్పించిన ఘనత ఆమెకు దక్కుతుందన్నారు. అంతేకాకుండా సింగరేణి కార్మికులకు రూ.10లక్షల వడ్డీలేని రుణాలు ఇప్పించారని, 32శాతం లాభాల వాటా ఇప్పించిన గొప్ప నాయకురాలు అన్నారు. కార్మికుల కుటుంబాలకు 1000 డబుల్ బెడ్ రూమ్‌లు నిర్మించి ఇప్పించిన ఘనత కూడా కవితక్కదేనన్నారు. కవితక్కపై ఎల్లవేళలా ఆ దేవుడిని ఆశీస్సులు ఉండాలని వేడుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు సదానందం, కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవరకొండ మధు, బ్రాంచి కార్యదర్శులు కుమారస్వామి, రామచందర్, బ్రాంచ్ కమిటీ నాయకులు వెంకట్రాజం, సురేశ్, నరేందర్, రాజేందర్, సాంబయ్య పాల్గొన్నారు.

భూపాలపల్లి పట్టణంలో..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో గురువారం తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కవిత జన్మదినాన్ని పురస్కరించుకొని టీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చీకటి గణేశ్ అంబేద్కర్ సెంటర్‌లో నాయకులతో కలిసి భారీ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీజేఎస్ఎఫ్ నాయకులు సందీప్‌గౌడ్, గెల్లి హరీశ్, గాజుల మనోజ్, పొక్కురి శ్రీనాథ్, శివప్రసాద్‌రెడ్డి, ప్రదీప్, లోహిత్, భార్గవ్‌రెడ్డి, రాజేందర్, సాయి, జాదవ్, అభినాష్‌రెడ్డి పాల్గొన్నారు.

రామప్పలో పూజలు..

పూజలు చేస్తున్న జాగృతి నాయకులు

వెంకటాపూర్ : తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా రామప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీదేవిపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అమరావతి పాఠశాలల్లో విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లు అందజేశారు. కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జాగృతి నాయకులు గునిగంటి హరీశ్, ముడిగె రాజుకుమార్, పోలం శ్రవణ్, సాగ ర్, తిరుపతి, రాజు, రమేశ్, శ్రీకాంత్, ఉదయ్ పాల్గొన్నారు.

ప్రజలకు కలెక్టర్ల హోలీ శుభాకాంక్షలు

భూపాలపల్లి రూరల్/ములుగురూరల్, మార్చి 13 : జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల ప్రజలకు కలెక్టర్లు రాహుల్‌శర్మ, టీఎస్ దివాకర హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ ప్రేమకు, సమానత్వానికి ప్రతీకని, ఈ రంగుల పండుగ సమాజంలో ఐక్యతను పెంపొందించేలా మారాలని, పండుగను ఆనందంగా, సంప్రదాయాలను పాటిస్తూ జరుపుకోవాలని సూచించారు. ప్రజలు హోలీ ఆడిన తదుపరి బావులు, వాగులు, చెరువులు, గోదావరిలో స్నానాలకు వెళ్లొద్దని, సరదా మాటున ప్రమాదం పొంచి ఉంటుందని, తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. చిన్న పిల్లల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు నియంత్రణ, పర్యవేక్షణ చేయాలని ఆయన పేర్కొన్నారు.

హోలీ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

ములుగురూరల్, మార్చి 13 : హోలీ వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ములుగు ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఇతరులకు ఇబ్బందులు తలెత్తకుండా హోలీ వేడుకలు జరుపుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, గుంపులుగా ఉండొద్దన్నారు.

వడదెబ్బ తీవ్రతపై జిల్లాస్థాయి సమావేశం

కన్నాయిగూడెం, మార్చి 13 : మండలంలోని పీహెచ్‌సీలో గురువారం డీఎంహెచ్‌వో గోపాల్‌రావు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. వడదెబ్బ బారిన పడకుండా వేసవిలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ముఖ్యంగా గర్భిణులు, చిన్న పిల్లలు, వృద్ధులు ఎండలో తిరగకుండా తగిన చర్యలు చేపడుతూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఎచ్‌వో క్రాంతికుమార్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ చంద్రకాంత్, వైద్యులు అభినవ్, ఉషారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షకు 1437 మంది హాజరు

భూపాలపల్లి రూరల్, మార్చి 13 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా గురువారం నిర్వహించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం గణితం, జంతుశాస్త్రము, చరిత్ర పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకన్న తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8పరీక్ష కేంద్రాల్లో 1518మంది విద్యార్థులనుగాను 1437మంది విద్యార్థులు హాజరయ్యారని, 81మంది గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు.

నేటి నుంచి కొడవటంచ జాతర

రేగొండ, మార్చి 13 : మండలంలోని కొడవటంచ నరసింహస్వామి ఆలయంలో ఈనెల 9నుంచి 16వరకు జాతర బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా హోళీ పౌర్ణమి రోజు శుక్రవారం(నేటి) సాయంత్రం జాతర ప్రారంభమవుతుంది. 15న స్వామి వారికి మొక్కుబడులు, 16న మొక్కుబడులు, రాత్రి నాగబలితో జాతర ఉత్సవాలు ముగుస్తాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని, జాతరను విజయవంతం చేయాలని చైర్మన్ భిక్షపతి, ఈవో మహేశ్‌కుమార్ కోరారు. కాగా జాతరకు ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది.

ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి

మహదేవపూర్, మార్చి 13 : మండల కేంద్రంలోని ఐబీ విశ్రాంతి భవన ఆవరణలో కవయిత్రి మొల్ల 585వ జయంతి వేడుకలు శాలివాహన సంఘం రాష్ట్ర నాయకుడు సముద్రాల తిరుపతి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొల్ల చిత్ర పటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, ఏఈ రవి, బన్సోడ రామారావు, కేదారి ప్రవీణ్, శాలివాహన సంఘం నాయకులు రాజశేఖర్, సందీప్, నాగరాజు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు చీర్ల వంచ రమేశ్‌చారి పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి

మహదేవపూర్(కాళేశ్వరం)మార్చి 13 : ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ పీహెచ్‌సీ వైద్యులను ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య సిబ్బందికి పలలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత, సబ్ యూనిట్ ఆఫీసర్ రమేశ్, ఎపిడోమాలజిస్ట్ భాష్య, జిల్లా ఎపిడమిక్ టీం సభ్యులు పరమేశ్వర్, గోపి, సతీశ్, హెల్త్ అసిస్టెంట్ అడప రాజారమణయ్య, ఏఎన్ఎంలు విజయ, ఎల్‌టీ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం, తాగు నీటి బోరు ఏర్పాటు

మంగపేట, మార్చి 13 : మండలంలోని బోరునర్సాపురంలో జనరల్ బాప్టిస్ట్ మినిస్ట్రీ (జీబీఎం) సంస్థ ఆధ్వర్యంలో గురువారం మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి, ఇటీవల సంస్థతో నిర్మాణం పూర్తి అయిన తాగునీటి బోరును ప్రారంభించారు. 300మందికి పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాస్టర్స్ కమిటీ అధ్యక్షుడు పైడిపల్లి ఎల్లేశా, రాయుడు, భాస్కర్, దేవరాజు, జానేష్, గ్రామ పెద్దలు జయరాంరెడ్డి, నవీన్‌రెడ్డి, ధూళిపాళ్ల విజయ్, మోహన్, బోడ ఆదినారాయణ, వెంకన్న, బండపల్లి నరసయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

గోవిందరావుపేట : మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి జయరాజు

గోవిందరావుపేట/మంగపేట/ఏటూరునాగారం, మార్చి 13 : రానున్న వేసవికాలంలో మండలంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని మండల ప్రత్యేక అధికారులు బీ జయరాజు, సిద్ధార్థరెడ్డి, రాంపతి అన్నారు. మండల కేంద్రాల్లో గురువారం ఎంపీడీవోలు జవహర్‌రెడ్డి, భద్రు, తహసీల్దార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ముందస్తుగా తాగు నీటి సమస్యలు గుర్తించి పరిష్కరించాలన్నారు. రాబోయే వేసవిలో తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పనులు, చేపట్టాల్సిన పనులపై అధికారులతో పలు సూచనలు అందించారు. ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు గ్రౌండ్ వాటర్ పథకం ద్వారా ఏజెన్సీ, నాన్ ఏజెన్సీ గిరిజనులకు రెండు ఎకరాల పట్టా భూమి ఉన్న రైతులకు బోర్ వెల్ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ విషయంపై 20వ తేదీ వరకు గ్రామసభ నిర్వహించి తీర్మానం కాపీలను 22వ తేదీ వరకు ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని స్థానిక కార్యదర్శులకు ఎంపీడీవో జవహర్‌రెడ్డి సూచించారు. సమావేశాల్లో తహసీల్దార్ సృజన్‌కుమార్, ఎంపీవో శరత్‌బాబు, వైద్యాధికారి మధు, ఏపీవో ప్రసూన, ఎంఈవో దివాకర్, మంగపేటలో ఏవో చేరాలు, ఎంఈవో మేనక, ఏఈ యాకయ్య, ఏటూరునాగారంలో ఎంపీడీవో రాజ్యలక్ష్మీ, డీటీ వర్మ, వైద్యురాల సుమలత, పంచాయితీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, ఈజీఎస్ ఏపీవో చరణ్‌రాజ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భవిష్యత్తును నిర్ణయించేది యువత : డీఈవో

కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఈవో రాజేందర్

భూపాలపల్లి రూరల్, మార్చి 13 : యువతలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడానికే యువజన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ అన్నారు. గురువారం భూపాలపల్లి పట్టణంలోని సంఘమిత్ర డిగ్రీ అం డ్ పీజీ కళాశాలలో వరంగల్ నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపాల్ ఎలుగూరి హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలకు ముఖ్యఅతిథులుగా డీఈవో ఎం రాజేందర్, జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరీ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో ఎం రాజేందర్ మాట్లాడుతూ నేటి యువత రేపటి భవిష్యత్తును నిర్ణయిస్తుందని, ప్రతి పౌరుడు శాస్త్రీయ దృక్పథాన్ని అలవరుచుకోవాలని సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్, సంఘమిత్ర కళాశాల లెక్చరర్స్, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో సదుపాయాలు కల్పించాలి

ములుగురూరల్, మార్చి 13 : రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాల్లో సదుపాయాలు కల్పించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్‌జీ అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో యాసంగి 2024-25 సన్నాహక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎఫ్ఏక్యూ ధాన్యం మాత్రమే కొనుగోలు చేసి ట్యాగ్ చేసిన మిల్లులకు మాత్రమే తరలించాలరని ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థ అదనపు కలెక్టర్ సంపత్‌రావు, సివిల్ సప్లై డీఎం రాంపతి, కోఆపరేటివ్, రూరల్ డెవలప్‌మెంట్, గిరిజన కోఆపరేటివ్, హార్టికల్చర్, మార్కెటింగ్ అగ్రికల్చర్ శాఖల అధికారులు, రవాణాశాఖ అధికారి, రైస్‌మిల్లర్ల సంఘం అధ్యక్షుడు పాల్గొన్నారు.

సదరమ్ సర్టిఫికెట్లకు బదులుగా యూడీఐడీ కార్డులు

ములుగురూరల్, మార్చి 13 : దివ్యాంగులకు ఇక నుంచిసదరమ్ సర్టిఫికెట్లకు బదులుగా యూడీఐడీ కార్డులు మంజూరు చేయనున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్‌రావు తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని మీ సేవ కేంద్రాల నిర్వాహకులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో మీ సేవ కేంద్రాల్లో ఇన్సురెన్స్‌లు, కొరియర్ సర్వీసులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. మండలాల వారీగా ఆధార్ నమోదు కేంద్రాల పెంపునకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు దేశంలో ఎక్కడైనా చెల్లుబాటు అయ్యే విధంగా యూనిక్ డిసబులిటి ఐడీ కార్డులు అందించనున్నట్లు తెలిపారు. అనంతరం మీ సేవ కేంద్రాల నిర్వాహకులకు యూడీఐడీ ఆన్‌లైన్ అప్లికేషన్‌పై ఈడీఎం దేవేందర్ శిక్షణ అందించారు. సమావేశంలో జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్, డీపీఎం రేవతి, టీజీటీఎస్ మేనేజర్ విజయ్, రాకేశ్, మీ సేవ కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఎంపికైన విద్యార్థులు

ములుగురూరల్, మార్చి 13 : 10వ రాష్ట్ర స్థాయి సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టెన్నికాయిట్ పోటీలకు మల్లంపల్లి మండల కేంద్రంలో ఉన్న ఏటూరునాగారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రిన్సిపాల్ అంకయ్య, పీడీ శ్రీధర్ మాట్లాడుతూ ఈ నెల 15,16తేదీల్లో హనుమకొండలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను పీఈటీ ప్రశాంత్, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ వాసుదేవ, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎండీ రహీమ్‌పాషా, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, శోభన్‌బాబు, హేమాద్రి, తిరుపతి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు తక్షణమే ప్రవేశపెట్టాలి

ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకుడు శ్రీనివాస్ మాదిగ

కృష్ణకాలనీ : నిరాహార దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు

కృష్ణ కాలనీ/మహదేవపూర్/ములుగురూరల్, మార్చి 13 : ప్రస్తుతం జరుగుతున్న రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును తక్షణమే ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ జిల్లా నాయకుడు సోముల శ్రీనివాస్ మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్గీకరణ అయ్యేంతవరకు అన్ని నియామకాలు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యం